# India assumes the Presidency of the UNSC for the month of December 2022

December 01, 2022

---

# 2022 డిసెంబర్ నెలకు గాను యూఎన్ఎస్సీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన భారత్

డిసెంబర్ 01, 2022

1. డిసెంబర్ నెలకు గాను ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్సీ) అధ్యక్ష బాధ్యతలను భారత్ చేపట్టింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో రెండేళ్ల కాలానికి ఎన్నికైన భారత్, ఇలా మండలి అధ్యక్ష బాధ్యతలను చేపట్టడం ఇది రెండోసారి. గతంలో 2021 ఆగస్టులో కూడా ఇలాగే చేపట్టింది.

2. డిసెంబర్‌లో భద్రతా మండలికి భారత్ అధ్యక్షత వహించే సమయంలో, సంస్కరించబడిన బహుళపక్ష విధానం మరియు ఉగ్రవాద నిరోధం ఒప్పందాలపై సంతకాలకు సంబంధించి 2022 డిసెంబర్ 14 & 15 తేదీల్లో రెండు అత్యున్నత స్థాయి కార్యక్రమాలు జరగనున్నాయి. వీటికి విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సారథ్యం వహించనున్నారు.

3. “అంతర్జాతీయంగా శాంతి మరియు భద్రతను కొనసాగించడం: సంస్కరించబడిన బహుళపక్ష విధానానికి కొత్త ఒరవడి” అనే అంశంపై డిసెంబర్ 14న అత్యున్నత స్థాయి బహిరంగ చర్చ జరగనుంది. యూఎన్ ప్రధాన కేంద్రంగా ప్రస్తుత బహుళపక్ష విధానంలో అది మరింతగా ప్రాతినిధ్యం వహించేలా మరియు సందర్భానుసారంగా వ్యవహరించేలా ఉద్దేశించిన సంస్కరణలపై చర్చను ముందుకు తీసుకెళ్లేలా యూఎన్ సభ్య దేశాలు ఇందులో పాల్గొననున్నాయి. డిసెంబర్ 15న “అంతర్జాతీయ శాంతి, భద్రతకు ఉగ్రవాద చర్యలతో నెలకొన్న ముప్పులు: ఉగ్రవాద నిరోధంపై ప్రపంచ విధానాలు – సవాళ్లు మరియు భవిష్యత్ విధానాలు” అంశంపై అత్యున్నత స్థాయి చర్చ జరగనుంది. ఇందులో అంతర్జాతీయ ఉగ్రవాద నిరోధక విధానాల విస్తృత సూత్రాలపై ఏకాభిప్రాయ సాధన మరియు భారత్‌లో అక్టోబర్‌లో నిర్వహించిన ఉగ్రవాద నిరోధక కమిటీ ప్రత్యేక సమావేశంలో ఆమోదించిన ఢిల్లీ డిక్లరేషన్‌ను మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చించనున్నారు.

4. భారత అధ్యక్షతన జరిగే రెండు ప్రధాన కార్యక్రమాలతో పాటు పలు కీలక ఫైల్స్ గురించి మండలిలో చర్చలు జరిపే అవకాశం ఉంది. వీటిలో సిరియా-యెమెన్ (మధ్య ప్రాచ్యం), ఐక్యరాజ్యసమితి ఇన్వెస్టిగేటివ్ టీమ్ టు ప్రమోట్ అకౌంటబిలిటీ ఫర్ క్రైమ్స్ కమిటెడ్ బై దైష్/ఐఎస్ఐఎల్ (UNITAD), సూడాన్‌లో ఐక్యరాజ్యసమితి ఇంటిగ్రేటెడ్ ట్రాన్సిషన్ అసిస్టెన్స్ మిషన్ (UNIOTAMS), డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ ది కాంగోలో ఐక్యరాజ్యసమితి ఆర్గనైజేషన్ స్టెబిలైజేషన్ మిషన్ (MONUSCO), ఐక్యరాజ్యసమితి ఆఫీస్ ఫర్ ది కోఆర్డినేషన్ ఆఫ్ హ్యూమానిటేరియన్ అఫైర్స్ (UNOCA), ఇంటర్నేషనల్ రెసిడ్యువల్ మెకానిజం ఫర్ క్రిమినల్ ట్రిబ్యునల్స్ (IRMCT), మధ్య ప్రాచ్యం, దక్షిణ సూడాన్‌లో ఐక్యరాజ్యసమితి మిషన్ (UNMISS), లిబియాలో ఐక్యరాజ్యసమితి సపోర్ట్ మిషన్ (UMSMIL), డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో (DRC) అండ్ యునైటెడ్ నేషన్స్ డిస్ఎంగేజ్‌మెంట్ అబ్జర్వర్ ఫోర్స్ (UNDOF) మొదలైనవి ఉంటాయి. డిసెంబర్ 20న అఫ్ఘానిస్తాన్‌పై బ్రీఫింగ్, చర్చ [అఫ్ఘానిస్తాన్‌లో ఐక్యరాజ్యసమితి సహాయక మిషన్ (UNAMA)] నిర్వహించనున్నారు. అలాగే 1988 తాలిబాన్ ఆంక్షల కమిటీ, MONUSCO మరియు UNDOF అనే మూడు అంశాలకు సంబంధించిన తీర్మానాలను పునరుద్ధరించనున్నారు.

**న్యూఢిల్లీ**

**డిసెంబర్ 1, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.